
పామిరెడ్డిపల్లిలో..


ఖిల్లాఘనపురంలో అమ్మవారి ఊరేగింపు

కనులపండువగా దసరా ఉత్సవాలు

సాక్షి, నెట్‌వర్క్‌: దసరా పండుగను పురస్కరించుకుని సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం ప్రజలు భజనలు చేసుకుంటూ వెళ్లి గ్రామ శివారులోని శమి వృక్షాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొన్ని గ్రామాలు, పట్టణాల్లో రావణ దహనం నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఊరేగించి నిమజ్జనానికి తరలించారు. పూజల్లో మున్సిపల్‌ చైర్‌పర్సన్లు మంగమ్మ, గాయత్రి, కరుణశ్రీ, సుకేషిని, వైస్‌ చైర్మన్‌ విజయభాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి విజయమ్మ, ఎంపీపీలు మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, బంగారు శ్రీనివాసులు, జెడ్పీటీసీ లక్ష్మి, వైస్‌ ఎంపీపీ కవిత, విండో చైర్మన్లు విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణమూర్తి, వైస్‌ చైర్మన్‌ కుర్వబాలయ్య, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, సిద్ధయ్య పాల్గొన్నారు.


ఆత్మకూర్‌లో రావణ దహనం చేస్తున్న ప్రజలు


వీపనగండ్లలో..


ఆత్మకూర్‌లో..


అమరచింతలో..


మదనాపురంలో..


ఆత్మకూర్‌లో..

మొక్కజొన్న రైతుకు కష్టం

- తెగుళ్లతో తగ్గనున్న దిగుబడి
- మండలంలో నాలుగు వేల ఎకరాల్లో సాగు
- బెంబేలెత్తిస్తున్న కత్తెర పురుగు

చిన్నంబావి: ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో తెగుళ్లు ఆశించడంతో లబోదిబోమంటున్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటగా ఈ వానాకాలం సీజన్‌లో వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. అయితే ఇప్పుడు చీడపీడలు ఆశించి పంట దెబ్బతినడంతో రెంటికి చెడ్డ రేవడిగా మారింది మండలంలో మొక్కజొన్న సాగు చేసిన రైతుల పరిస్థితి. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలంలో వాణిజ్య పంటల సాగు ఆశించిన మేర లాభదాయకంగా లేకపోవడంతో నాలుగు వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్నను సాగు చేశారు.

మండలంలో పరిస్థితి..

మండలంలో తగినంత వర్షాలు లేకపోవడంతో పూర్తి స్థాయిలో రైతులు పంటలు వేయలేకపోయారు. మరోవైపు వేసిన పంటలు ఎండిపోవడమో, తెగుళ్లు ఆశించడమో జరుగుతోంది. ముఖ్యంగా మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పొట్ట దశలో ఉన్న పంటకు ప్రస్తుతం కత్తెర పురుగు ఆశించింది. కొన్నిచోట్ల పాముపొడ పురుగు మొక్కను తినేస్తోంది. పురుగు వ్యాప్తి ఉధృతంగా ఉండటంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మండలంలోని పెద్దదగడ, కొప్పునూరు, వెల్టూరు, చెల్లపాడు, కాలురు, పెద్దమారు, చిన్నమారు, లక్ష్మీపల్లి గ్రామాల్లో అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న సాగవుతోంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మోటార్ల సాయంతో పంటను కాపాడుకున్నా.. మరికొద్ది రోజుల్లో పంట చేతికొస్తున్న తరుణంలో కత్తెర పురుగు ఆశించడంతో పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఈ పురుగులు సాధరణంగా కంకి పైభాగాన్ని తింటాయి. ప్రస్తుతం మధ్యలో నుంచి వెళ్తూ కంకిని తినేస్తున్నాయని రైతులు చెప్తున్నారు. కత్తెర పురుగుతో ఎంతమేర విస్తీర్ణంలో పంట దెబ్బతిందో ఇప్పుడే అంచనా వేయలేమని, దిగుబడి మాత్రం తగ్గుతుందని అధికారులు తెలిపారు.


కత్తెర పురుగు ఆశించడంతో గొర్రెలను మేపుతున్న రైతులు

సగం పంట నష్టపోయాం



ఈసారి వర్షాభావ పరిస్థితుల వల్లే సగం పంట నష్టంపోయాం. ఇప్పుడు మొక్కజొన్న పంట కత్తెర పురుగు బారిన పడడంతో పెట్టిన పెట్టుబడిలో సగం కూడా వచ్చే పరిస్థితి లేదు. ఐదు ఎకరాల్లో పంట సాగు చేస్తే మొత్తం మీద 50క్వింటాళ్లు కూడా వచ్చే అవకాశం లేదు.

– రవీందర్‌రెడ్డి, చిన్నంబావి

పోయిన ఏడాది అంతే..



ఇదే సమయంలో పోయిన ఏడాది కూడా మొక్కజొన్నకు కత్తెర పురుగు సోకడంతో పంట నష్టపోయాం. దీంతో అప్పుడు అప్పులే మిగిలాయి. ఈసారైన పంట దిగుబడి పెరుగుతుందని ఆశించినా కత్తెర పురుగు, వర్షాభావ పరిస్థితుల కారణంగా కోలుకునే అవకాశమే లేకుండా పోయింది. ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి.

– బిచ్చన్న, చిన్నంబావి

అంబులెన్స్‌లో ప్రసవం: తల్లీబిడ్డ క్షేమం

పాన్‌గల్‌: మండలంలోని దావాజిపల్లి సమీపంలో అంబులెన్స్‌లో కాన్పు అయిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. అంబులెన్స్‌ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం బుసిరెడ్డిపల్లికి చెందిన గర్భిణి మౌనికకు నొప్పులు వస్తున్నాయని అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వాహనం గ్రామానికి చేరుకుంది. అంబులెన్స్‌లో గర్భిణిని వనపర్తి ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో దావాజిపల్లి శివారులోకి వెళ్లగానే నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేయగా.. మగశిశువుకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డను ఆరోగ్యంగానే ఉన్నారని, వారిని జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు ఈఎంటీ విష్ణు, పైలెట్‌ రవికుమార్‌ తెలిపారు.

ఆదమరిస్తే ప్రమాదమే..



అమరచింత: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాల్వ వెంట రామన్‌పాడ్‌ రిజర్వాయర్‌ వరకు ఉన్న కాల్వపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాల్వ వెంట ఉన్న కచ్చరహదారిపై ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఈక్రమంలో ముందున్న ప్రమాదం గుర్తించక కాల్వలో పడి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. మూలమళ్ల, నందిమళ్ల గ్రామాల సమీపంలో ఉన్న ఎడమ కాల్వ వద్ద వంతెన దిమ్మెలు కూలిన అధికారులు పట్టించుకోలేవట్లేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా కాల్వ వెంట శిథిలమైన వంతెనలను గుర్తించి మరమ్మతు చేపట్టాలని వాహనదారులు, ఎడమ కాల్వ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

కారు అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

మదనాపురం: మండలంలోని కొత్తపల్లి సమీపంలో మంగళవారం కారు అదుపు తప్పడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ మురళి తెలిపిన కథనం ప్రకారం పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన విజయభాస్కర్‌శెట్టితో పాటు మరో నలుగురు కుటుంబాలతో కలిసి దైవదర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా కొత్తపల్లి సమీపంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న పెద్ద రాళ్లను ఢీకొట్టింది. దీంతో కారు ముందరి భాగం దెబ్బతింది. ఎయిర్‌ బ్యాగ్స్‌ ఓపెన్‌ కావడంతో ప్రాణాప్రాయం తప్పింది. కారు నడుపుతున్న విజయభాస్కర్‌ ఎడమ కాలు విరిగగా.. మరో మహిళకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని కొత్తకోటలోని రాహుల్‌ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌ తీసుకెళ్లారు.


కొత్తపల్లి వద్ద అదుపు తప్పిన కారు

కేసు నమోదు

పెబ్బేరు రూరల్‌: కారు, ద్విచక్ర వాహనం ఢీకోవడంతో ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకోవడంతో కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లికి చెందిన బాలపీరయ్య తన మనువడు తరుణ్‌తో కలిసి బైక్‌పై ఈ నెల 21న పెబ్బేరు వచ్చి మెడికల్‌ షాప్‌లో మందులు తీసుకొని తిరిగి కంచిరావుపల్లికి వెళ్తుండగా ఇండియన్‌ ఆయిల్‌ పెట్రోల్‌ పంపు వద్ద బత్తుల వెంకటయ్య వనపర్తి నుంచి అతివేగంగా కారు నడుపుతూ వారిని ఢీకొట్టారు. దీంతో బైక్‌ ఉన్న ఇద్దరికి రక్తగాయాలు కావడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుమారుడు మహేష్‌ మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధులు ఆర్థికసాయాన్ని అందజేశారు. తూముకుంటలో ఇటీవలే అనారోగ్యంతో లాలమ్మ మరణించగా వారి కుటుంబానికి సర్పంచ్‌ మానస రూ.10 వేలు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా అందిన రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే సంగినేనిపల్లిలో మీసాల రామస్వామి మరణించగా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్‌, సర్పంచ్‌ మౌలాలి, మోహన్‌, వీరయ్య, కార్తీక్‌, చెన్నారెడ్డి, రాంరెడ్డి, జానకీరాములు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

పెబ్బేర్‌ రూరల్‌: మండలంలోని తోమాలపల్లికి చెందిన బీఆర్‌ఎస్‌ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్‌ ప్రమోద్‌కుమార్‌రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కొల్లాపూర్‌: పట్టణంలోని 12వ వార్డుకు చెందిన మంగలి ఈదన్న సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈదన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్ని విధాలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ నరేందర్‌రెడ్డి, పట్టణ మాజీ ఉప సర్పంచ్‌ చంద్రశేఖరాచారి, కాంగ్రెస్‌ నాయకులు గుండ్రాతి కిరణ్‌తేజ గౌడ్‌లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.


ధర్మారెడ్డిని పరామర్శిస్తున్న వంగూర్‌ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బొమ్మగళ్ల యాపచెట్టు బాలస్వామి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీఎల్‌ఆర్‌ వ్యవస్థాపకుడు బూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కొన్ని నెలల కిందట అతని భార్య కూడా చనిపోవడంతో పిల్లలు అనాథలుగా మారారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యాపచెట్టు లాలు, కొమ్ము దానయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముమ్మరంగా వాహనాల తనిఖీ



ఆత్మకూర్‌: ఎన్నికల నోటిఫికేషన్‌ వెలువడిన నేపథ్యంలో సీఐ కేఎస్‌ రత్నం, ఎస్‌ఐ నరేందర్‌ స్పెషల్‌ బెటాలియన్‌ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీచౌక్‌, చెరువుకట్ట వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ, డ్రంకెన్‌డ్రైవ్‌ నిర్వహించారు. వాహనాల్లో నగదు తరలింపు, హెల్మెట్లు, ఆర్సీ, లైసెన్సు పరిశీలించారు. ఎన్నికల నియమావళి, ట్రాఫిక్‌ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వహనదారులకు సూచించారు. నగదుకు సంబంధించిన పూర్తి ధృవపత్రాలు ఉండాలని, ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు.

మరమ్మతుకు నోచుకునేదెప్పుడో..



అమరచింత: మున్సిపాలిటీ పరిధిలో ప్రతి నిత్యం ఇళ్లలోని చెత్తను తరలించేందుకు ఏర్పాటు చేసిన చెత్త సేకరణ ఆటో 15రోజులుగా మరమ్మతుకు నోచుకోలేక పోతుంది. కాలనీలలో తడి, పొడి చెత్త సేకరించేందుకు ఆటోలు రాకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు చెత్త సేకరణ కోసం ఆటోలతో పాటు ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులకు గాను రెండు ట్రాక్టర్లు, రెండు ఆటోలతో సరిపెడుతున్నారు. వీటిలో ప్రతి 15 రోజులకో పర్యాయం మరమ్మతు కారణంగా చెత్త సేకరణ వాహనాలు నిలిచిపోతుండటంతో ప్రజలు మున్సిపల్‌ పాలనపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

వ్యక్తి హత్య

కొత్తకోట రూరల్‌: ఆర్థిక లావాదేవిలతో ఓ వ్యక్తిని హత్య చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చిన్నబారన్న(68)కు తన అన్న కుమారుడు రవితో కొంతకాలంగా ఆర్థిక లావాదేవిలు ఉండేవి. లావాదేవీల్లో తేడాలు రావడంతో చిన్నాన్న బారన్న అన్యాయం చేశాడనే అనుమానంతో రవి తన స్నేహితులు నాగేష్‌, ఆంజనేయులుతో కలిసి చిన్న బారన్నను గ్రామ సమీపంలో గల చెరువులో ముంచి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న జడ్జి లక్ష్మి

అడ్డాకుల: మండలంలోని కందూర్‌ రామలింగేశ్వర స్వామిని సోమవారం జడ్చర్ల జూనియర్‌ సివిల్‌ జడ్జి లక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధాన ఆలయంలో శివలింగానికి అభిషేకం, గౌరమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. అడ్డాకుల ఎస్‌ఐ మాధవరెడ్డి దంపతులు సైతం స్వామివారి దర్శనం చేసుకున్నారు. రాచాలకు చెందిన సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్‌ రమేష్‌గౌడ్‌, ఈఓ రాజేశ్వరశర్మ, అనంతశర్మ, సాయిబాబా, రమేష్‌ యాదవ్‌, శ్రీశైలం చారి, బుచ్చన్నగౌడ్‌ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు

కొత్తకోట రూరల్‌: అవినీతి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్‌కు అధికారం అందించాలని పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో కాంగ్రెస్‌ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు సందడి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ అధికారంలో ఉంటేనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఇంత వరకు గ్రామంలో ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించలేదని, బీఆర్‌ఎస్‌ నాయకులకే బీసీ బంధు సాయం అందించారని ధ్వజమెత్తారు. అనంతరం కాంగ్రెస్‌ ప్రకటించిన ఆరు గ్యారంటీ గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, రవిచందర్‌రావు, రమేష్‌గౌడ్‌, శ్రీశైలం, యాదగిరిగౌడ్‌, నరసింహ, నరేష్‌, పానుగంటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

యువత క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి


కొర్లకుంటలో బహుమతులు అందిస్తున్న ఎంపీపీ కమలేశ్వర్‌రావు

వీపనగండ్ల: క్రీడల్లో పాల్గొనే యువత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినప్పుడే మంచి ఫలితాలు సాధించగలుగుతారని ఎంపీపీ కమలేశ్వర్‌రావు అన్నారు. కొర్లకుంటలో పానుగంటి వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రికెట్‌ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. మారుమూల ప్రాంతాల్లోని యువత కూడా దేశం గర్వించే స్థాయికి ఎదగాలంటే కేవలం విద్య, క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. 40 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో కొర్లకుంట టీం మొదటి బహుమతిని గెలుచుకోగా ఎంపీపీ కమలేశ్వర్‌రావు మొదటి ప్రోత్సాహక బహుమతిగా రూ.30 వేలు అందించారు. రెండో బహుమతి గెలుచుకున్న కోడేరు టీంకు రూ.20 వేలు, మూడో బహుమతి గెలుచుకున్న కల్వకోల్‌ టీంకు రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో పానుగంటి రమేష్‌రావు, కార్తీక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

పెబ్బేర్‌ రూరల్‌: మండలంలోని యాపర్లలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌ నాయకుడు మేఘారెడ్డి సేన సభ్యులు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు చాపల నర్సింహ, జమ్ముల రాజేష్‌, గుజ్జుల శివ, కతాల్‌, సురేష్‌, కావలి రాఘవేంద్ర, గువ్వల వేణు, గుజ్జు వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: మండలంలోని బూత్కూర్‌లో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్‌ పోటీలు మంగళవారం ముగిసిశాయి. విజేతలకు జిల్లా కాంగ్రెస్‌ నాయకులు క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బోయేజ్‌, గొల్లబాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నంబావి: విజయదశమి పండుగను పురస్కరించుకొని మండలంలోని బెక్కెంలో ఏర్పాటు చేసిన బీపీఎల్‌ క్రికెట్‌ పోటీలో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ, అంబేద్కర్‌ విద్యాసంస్థల చైర్మన్‌ తారాసింగ్‌, గోవింద్‌ శ్రీధర్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి స్థానంలో నిలిచిన ఆర్సీబీ టీం రూ.30వేల నగదు, రెండో స్థానంలో నిలిచిన హంటర్స్‌ టీం కు రూ.20వేలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పద్మమ్మ, ఉపసర్పంచ్‌ సుగుణమ్మ, శ్రీధర్‌రెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బెక్కెంలో..


బూత్పూర్‌లో..


యాపర్లలో..

సీఎం కేసీఆర్‌ సభకు భారీగా తరలిరావాలి

పెబ్బేర్‌ రూరల్‌: జిల్లా కేంద్రంలో ఈనెల 26వ తేదీన నిర్వహించే సీఎం కేసీఆర్‌ సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్‌ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు, వనపర్తి మున్సిపల్‌ చైర్మన్‌ గట్టు యాదవ్‌, శ్రీరంగాపూర్‌ ఎంపీపీ గాయత్రికోరారు. మంగళవారం శ్రీరంగాపూర్‌ మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కార్యకర్తలు ఇంటింటికీ తెలియపర్చి సభకు తరలివచ్చేలా చేయాలని దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో వినీలారాణి, వెంకటయ్య, సింగిల్‌ విండో చైర్మన్‌ జగన్నాథ నాయుడు, వైస్‌ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచులు నిర్మల, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, సునీత, సత్యంయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేర్‌ రూరల్‌: శ్రీరంగాపూర్‌ మండలంలోని కంభాళపూర్‌తండాలో మంగళవారం బీఆర్‌ఎస్‌ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గౌడ్‌నాయక్‌ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి సొంత తండాలకు చేరుకున్న గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా బీఆర్‌ఎస్‌ పార్టీకి వేటు వేసి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు గోపాల్‌నాయక్‌, నారాయణనాయక్‌, శంకర్‌నాయక్‌, తిరుపతినాయక్‌, సేవ్యానాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలం మాధవస్వామినగర్‌లో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్‌ ఆధ్వర్యంలో దాదాపు 30 మంది బీఆర్‌ఎస్‌ నాయకులు, ఒక ఉప సర్పంచ్‌, వార్డు మెంబర్‌ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంగా కాంగ్రెస్‌ జెండాను ఎగురవేద్దామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్‌ఎస్‌ అక్రమాలకు అడ్డుకట్ట వేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్‌, సురేందర్‌, రామన్‌గౌడ్‌, మల్లయ్య, రాముడు, హరిప్రసాద్‌, సీక్‌లు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

దేవరకద్ర రూరల్‌: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్‌ నుంచి కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రశాంత్‌ రెడ్డి మాట్లాడుతూ జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీ గెలుపు కోసం నాయకులు, యువకులు ఉత్సహంగా పని చేయాలని సూచించారు.